# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 456 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.04.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# బీసీ రిజర్వేషన్ తేలాకే స్థానిక ఎన్నికలు?

## స్థానిక ఎన్నికలకు మరింత ఆలస్యం?



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 03

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో నిర్వహించే అవకాశం లేదని తెలుస్తుంది,ఎన్నికల నిర్వహణకు మరింత గడువు కోరుతూ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది, బి సి.లకు 42% రిజర్వేషన్ల బిల్లులు రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నందున ఎన్నికలకు వెళ్లలేకపోతు న్నామని ప్రభుత్వం చెప్పినట్లు సమాచారం.

రాష్ట్రపతి, గవర్నర్ నుంచి అనుకూలంగా నిర్ణయం వస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. దీంతో మరింత గడువు కోరుతూ తెలంగాణ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. కాగా ఈ నెల30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్‌లోపు ఎన్నికలు నిర్వహిస్తామని.. ప్రభుత్వం చెబుతున్నా మరింత లేట్ అయ్యే అవకాశమే ఎక్కువగా ఉంది.

దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు మ రింత ఆలస్యం కానున్నాయి. బీసీ రిజర్వేషన్ తేలడానికి సమయం పడితే నవంబర్ నెలాఖరులో జరిగే అవకాశం ఉ ందని తెలుస్తోంది. ఈ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్‌ల ప్రక్రియ అమలు ఆలస్యం కానుండడంతో త మకు మరింత గడువు కావాలని హైకోర్టును ప్రభుత్వం అభ్యర్థించినునట్లుగా తెలిసింది.

ఇప్పటికే బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని భావిం చిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించుకొని రాష్ట్ర పతికి పంపించగా ప్రస్తుతం ఢిల్లీలో ఆ బిల్లు పెండింగ్‌లో ఉంది. దీ నిపై పలుమార్లు ఢిల్లీకి సీఎం, మంత్రులు, ఎంపీలు వెళ్లినా, ధర్నా చేసినా ఇప్పటివరకు దానిపై ఎలాంటి క్లారిటీ రాలేదు.

అయితే హై కోర్టు ఇచ్చిన సమయం ఈ నెలాఖరు వరకు మాత్రమే ఉండడంతో రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను నిర్వహించింది. గత ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్‌లు మించకుండా తెచ్చిన చట్టాలకు సవరణ చేసింది. అందులో పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 285(ఏ), మున్సిపల్ చట్టం 2019 లోని సెక్షన్ 29కు సవరణలు చేసింది.

ప్రభుత్వం ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి వాటిని ఆ మోదించుకుంది. ప్రస్తుతం అసెంబ్లీ ఆమోదించిన ఈ రెండు బిల్లులను గవర్నర్ ఆమోదానికి పంపింది. అయితే, ఈ బిల్లులు కూడా ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఆయన వాటిని రాష్ట్రపతికి పంపే అవకాశం ఉంది. రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి సమయం పట్టే అవకాశం ఉంది.

# "తెలంగాణ రాష్ట్రములో అమయాకమైన గిరిజన ప్రజల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారా? రాజకీయలు చేయడానికి ఇది తప్ప వేరే మార్గమేలేదా?"

నివాస్ న్యూస్ ప్రతినిధి

వివరాల్లోకి వెళ్ళితే అన్నదమ్ముళ్ల ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజన తెగల మధ్య తెలంగాణ రాష్ట్రంలో చిచ్చుపెట్టేది ఎవరు? అని తెలంగాణ రాష్ట్ర లంబాడా హక్కుల ఐక్యవేదిక నుండి లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డా. పీటర్ నాయక్ లకావత్ మీడియాకు తెలిపిన సమావేశంలో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో డా పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి వెంటనే బాద్యులపై చర్యలు తీసుకోవాలి అని లైవ్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు తదితరులు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని తెలంగాణ గిరిజన సంఘం లైవ్ లంబాడా ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘనేనని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డా పీటర్ నాయక్ లకావత్ తెలిపారు. ఆదిలాబాద్ లో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ, ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలో చేర్చాలని, 20 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంట్ ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని, కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని, గత అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, ఇంకొందరు లంబాడీలను తొలగించాలని పిటిషన్



వేయటం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ఏజెన్సీ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో అవకాశం కల్పిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు, గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకుండా నేడు ఇలాంటి ప్రయత్నాలు చేసి, తెగల మధ్య వైరుధ్యం కల్పించి కాలయాపన చేయాలని ఏమైనా కుట్ర చేస్తుందా అనే అనుమానం కలిగించే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ముందు ఉన్న కర్తవ్యం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కల్పించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, ఉన్న హక్కులను ఐక్యంగా కాపాడుకోవడం కోసం ముందుకు సాగాలని, గిరిజన తండాలు, గుడాలల్లో నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, ఐటీడీఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులు సాధించడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని తెగలు సమన్వయంతో వ్యవహరించాలని మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డా. పీటర్ నాయక్ లకావత్ కోరారు.

# కల సౌకర్యాలతో మహా మేడారం జాతర – మంత్రి సీతక్క

**జాతర సమయానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం**
**మేడారం మాస్టర్ ప్లాన్ అమలు – భక్తుల సౌలభ్యం ప్రధాన లక్ష్యం**
**సమ్మక్క సారలమ్మల త్యాగ ఔన్నత్యానికి తగిన వేడుకగా మహా జాతర**
**మేడారం మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ సమీక్షలో మంత్రి సీతక్క**

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉ న్నతాధికారులు, పలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు.

సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. డిజైన్‌లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలను



తీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు.

జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు.









# టెట్ సర్టిఫికెట్ జీవితకాలం చెల్లుబాటు



5120487/2021/TAPPAL-CSE 110

26 OCT 2021

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

School Education Department – Andhra Pradesh Teacher Eligibility Test (TET) Guidelines – Validity of TET Certificate from 7 years to Life time – Amendment to the guidelines – Issued.

SCHOOL EDUCATION (EXAMS) DEPARTMENT

GO.Ms.No.69 Dated:25/10/2021
Read the following:-

1. NCTE Notification No F. No. 61-03/20/2010/NCTE/(N&S), dated: 23-08-2010.
2. NCTE Guidelines No. 76-4/2010/NCTE/Acad, dated: 11-2-2011.
3. G.O. Ms. No. 51, School Education (SE-Genl.II) Department, dated: 16-4-2011.
4. G.O. Ms. No. 38, School Education (Exams) Department, dated: 19-11-2014.
5. G.O. Ms. No. 67, School Education (Exams) Department, dated : 26-10-2018.
6. G.O. Ms. No. 23, School Education (Exams) Department, dated: 17-3-2021.
7. NCTE Letter F. No. NCTE/Regl011/78/2020-US (Regulations)-HQ/99954-99992,dated: 9-6-2021.
8. From the Director of School Education, AP, Amaravati, letter ESE02-35/3/2019-TET-CSE-1 dated: 7-8-2021.

<><><>

ORDER: -

The NCTE, New Delhi, vide notification 1st read above, have prescribed the Teachers Eligibility Test (TET) Certificate as one of the essential qualifications for a candidate to become eligible for appointment as Teacher to the Classes I to VIII. As per the TET guidelines issued by the NCTE, vide reference 2nd read above, the validity period of TET qualifying certificate for appointment shall be decided by the appropriate Government, subject to a maximum of seven years for all categories.

2. Accordingly, Government have issued orders in the G.Os third to sixth read above, for conducting of TET in the state of Andhra Pradesh from time to time.

3. In the reference 7th cited, NCTE, New Delhi, have decided that the validity period of TET qualifying certificates for appointment, unless otherwise notified by the appropriate Government, would remain valid for life time, with retrospective effect from the date of enforcement of TET guidelines i.e. 11-2-2011, with instructions to the concerned Body / State Govt / UT to take necessary action to revalidate / issue fresh TET certificate to those candidates whose period of seven (7) years has lapsed.



5120487/2021/TAPPAL-CSE 111

4. In pursuance of NCTE New Delhi Lr. Vide reference 7th read above, and in the circumstances stated by the Director of School Education A.P., vide Lr. 8th read above, Government, after careful consideration of the matter, hereby issue the following amendment to the guidelines for conducting TET issued vide G.O. 6th read above:-

AMENDMENT

In Rule IV Para (c) the words "The validity of certificates shall be for a period of 7 years from the date of TET concerned as per CTET" shall be substituted with the words "The validity period of TET qualifying certificate for appointment would remain life time".

5. The Director of School Education, A.P shall take necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF GOVERNOR OF ANDHRA PRADESH)

B Rajsekhar I A S
Principal Secretary To Government

To
The Director of School Education, Andhra Pradesh, Amaravati.
Copy to the P.S to Hon'ble Minister for Education, Govt of AP
Copy to the P.S to Principal Secretary to Govt (SE)
SC/SF

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3 టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ విషయంలో కేంద్రప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. టెట్ క్వాలిఫైయింగ్ సర్టిఫికెట్ గడువును 7 సంవత్సరాల నుంచి జీవిత కాలానికి పొడిగిస్తున్నట్లు కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ తెలిపారు. 2011 నుంచి ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఏడేళ్ల కాలం గడిచిన అభ్యర్థులకు తాజాగా టెట్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# 3వ. తారీ కు కామారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

## జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించనున్న సీఎం



హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకోనున్న సీఎం లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న లింగంపల్లికుర్దు ఆర్%డ%బి బ్రిడ్జ్ ను పరిశీలించనున్న ముఖ్యమంత్రి బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న సీఎం కామారెడ్డి మున్సిపాలిటీలో దెబ్బతిన్న రోడ్లను, జిఆర్ కాలనీని సందర్శించనున్న సీఎం అనంతరం కామారెడ్డి ఐ డి ఓ సి. లో ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించి వరద నష్టంపై జిల్లా అధికారులతో సమీక్షించనున్న ముఖ్యమంత్రి

# నాంపల్లి కోర్టుకు హాజరైన నాగార్జున నాగచైతన్య.



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

కొండా సురేఖ వ్యాఖ్యలపై జడ్జి ముందు స్టేట్‌మెంట్. మేం వేసిన పరువు నష్టం దావాపై స్టేట్‌మెంట్ ఇచ్చాం. కేసు కోర్టు విచారణలో ఉంది–నాగార్జున.

# కెసిఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక భేటీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

కెసిఆర్ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం జరుగుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు జగదీష్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి సహా పలువురు గులాబీ నేతలు ఈ భేటీకి హాజరయ్యారు. కవిత సస్పెన్షన్ తర్వాత పరిణామాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నట్టు సమాచారం. గత మూడు రోజులుగా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ వరుస భేటీలు నిర్వహిస్తున్నారు.



# క్రేన్.సౌకర్యం.తాగునీటి సౌకర్యాలు కల్పించాలి..








నివాస్.న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా స్థానిక మక్తల్ పట్టణంలోని వినాయక నిమజ్జనానికి క్రేన్ సౌకర్యం, పురవీధుల గుండా వెళ్లే రహదారులకు, ర్యాసార్ డస్ట్, విద్యుత్ నిరంతరంగా ఉండేటట్లు, మినీ ట్యాంక్ బండ్ దగ్గర లైటింగ్, తాగునీటి, సదుపాయాలను కల్పించాలని,అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో కి, మునిసిపల్ కమిషనర్, వైద్య అధికారికి,సీఐ,ఎస్ఐ కి, వినతి పత్రలు సమర్పించడం జరిగింది అదేవిధంగా తేది:-07-09-2025 రాత్రి 9 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభం అవుతున్నందున 12 గంటల ముందే నిమజ్జనం పూర్తి చేయాలని అలాగే మన దేవాలయాలు అన్ని కూడా ఉదయం 11:30 గంటలకు మూసి వేయబడతాయి కనుక తేది:-07-09-2025 రోజు ఆదివారము ఉదయం 11:30 గంటల లోపు నిమజ్జనం చేయాల్సిందిగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ పేర్కొనడం అయినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా సాహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, శంకర్, పరశురాం, రమేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు

# నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారుల మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ఊట్కూరు. మండల కేంద్రంలో. తిమ్మారెడ్డిపల్లి.తండాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నీటి సంపు గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. స్థానికుల కథనం మేరకు.. గణేశ్ నిమజ్జనానికి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామానికి వచ్చిన పూణే నాయక్, జయమ్మల కుమారులు అభి(5), ఆకాశ్ (4) ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు ఇంట్లో తవ్విన సంపు గుంతలో పడిపోయారు. ఇది గమనించిన బయటికి తీసేలోపే ప్రాణాలు కోల్పోయారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వర్కుర్ గ్రామంలో ఇందిరమ్మ. ఇల్లు నిర్మాణా పనులు ప్రారంభం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలం వర్కూర్.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం.ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఈరోజు వర్కూర్. గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు వేయడం జరిగింది ఇందిరమ్మ కమిటీ సభ్యులు నిరుపేద కుటుంబనికి గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు మ్యాకలి నర్సమ్మ.కి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది అందులో భాగంగా ఆమె నూతన ఇంటిని నిర్మించుకొనుటకు ముగ్గువేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు నరసింహ, మొగులప్ప, గ్రామపంచాయతీ సెక్రటరీ నరసింహారెడ్డి సారు ,మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య,తాయప్ప, వెంకటప్ప, నర్సప్ప ,నర్సిములు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్య కవిత్వమే చిరకాలం నిలుస్తుంది

విజయనగరంకోట : సాహిత్యం, సామాజిక చైతన్యం, సంఘ శ్రేయస్సును కోరుతూ చేస్తున్న కవిత్వమే చిరకాలం నిలుస్తుందని పలువురు కవులు, రచయితలు, సాహితీవేత్తలు అన్నారు. నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ జివి ఎస్.జయపాలరావు అధ్యక్షతన 'ముంజూరు' కవితా సంకలనం ఆవిష్కరణ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రేఖ చేతుల మీదుగా జరిగింది. సంకలన కర్త దుప్పల రవికుమార్ కాగా, డాక్టర్ ఎం.రమాదేవి సమీక్ష చేశారు. ముఖ్యఅతిథిగా సాహితీ స్రవంతి అధ్యక్షులు చీకటి దివాకర్ హాజరయ్యారు. ఆప్త వాక్యం, ప్రముఖ కవులు రాజా చంద్రశేఖర్, పాయిల మురళీకృష్ణ, ఎన్కె బాబు, వి.శ్రీనివాసరావు పలికారు. సమాజంలో ఉన్న అనేక అంశాలపై స్పందించి, సాహిత్యం, సామాజిక చైతన్యం,

# గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వినాయక ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేయడం జరుగుతుంది అందరూ ఆహ్వానితులే...



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ( హెచ్ ఎం టి సూర్య నగర్ )లో కొత్తగా అసోసియేషన్ ఏర్పరచడం జరిగింది కాలనీ అధ్యక్షులు : రొండ్ల మహిపాల్ రెడ్డి ఉప అధ్యక్షులు : కుంచం కృష్ణ జనరల్ సెక్రటరీ : కోట రామి నాయుడు జాయింట్ సెక్రటరీ : పిట్టల రాజు ట్రెసరార్ : నోముల ఆంజనేయులు సభ్యులు అనిల్ రాజ్ శశికాంత్ రెడ్డి సోను అన్సారీ ఆచారి రఘు మాధవ రెడ్డి జితేందర్ రామారావుజి విజయ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ కలవడం జరిగిందిలి అలాగే గురువారం రోజున మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు వినాయక ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం చేయడం జరుగుతుంది అందరూ ఆహ్వానితులే...

# నూతనంగా ఏర్పడిన కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షులు రోడ్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం

ఈరోజు నాగారం మున్సిపల్ పరిధి 14 వ వార్డు హెచ్ఎంటి సూర్య నగర్ కాలనీ నూతనంగా ఏర్పడిన కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షులు రోడ్ల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలపై కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి , హెచ్ఎంటి సూర్య నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ కోట రామి నాయుడు , జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజు , షేక్ గౌస్ , కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది......

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్.పత్రాలు అందజేత



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం:నర్వ మండలంలోని యాంకీ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం, యాంకి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ కాఫీలను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎంపీడీఓ శ్రీనివాసులు హౌసింగ్ ఏ ఈ వినయ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనురాధ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణారెడ్డి నర్వ మండల ఉపాధ్యక్షులు శరణప్ప గారు, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న వివేక వర్ధన్ రెడ్డి ,మండల నాయకులు యాంకి వెంకట్ రెడ్డి నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్ నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సద్దల ఆంజనేయ రెడ్డి , యాంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డీకే శ్రీనివాసులు, గ్రామ ఉపాధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ. గ్రామ అధ్యక్షుడు రాజు,ఎస్ సి సెల్ అధ్యక్షుడు తప్పేటి సురేష్ ,కాంగ్రెస్ నాయకులు తప్పేటి నర్సన్న,బి కుర్మన్న, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఐటిడిఎ నూతన ఈ ఈ సత్యానందం

## మర్యాదపూర్వకంగా కలిసిన డీఈ మధుకర్



భద్రాచలం నివాస న్యూస్

ఐటీడీఏ భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధుల్లో చేరిన సత్యనందం ను ఈఈ కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిసిన గిరిజన సంక్షేమ శాఖ పాల్వంచ డిప్యూటీ ఇంజనీర్ మధుకర్.ఈ సందర్భంగా ఆయనను బొకేలు వద్దు మొక్కలే ముద్దు అనే నినాదంతో మంచి మొక్కను అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ తో పాటు సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీకాంత్ యస్వంత్ యోగేష్ మరియు టైపిస్ట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలు భాగం ఈరోజు గొర్రెకుంటలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించుకున్నారు.

వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 3

పోషక వారోత్సవాలు భాగంగా ఈ రోజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 డివిజన్ గొర్రెకుంటలో వర్ధన్నపేట ప్రాజెక్ట్,ధర్మారం సెక్టర్,గొర్రెకుంట పాఠశాలలోని అంగన్వాడి కేంద్రంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు, ఆశ వర్కర్లు ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు గ్రామ మహిళలు మరియు గ్రామ నాయకులు తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార వంటకాలపై ఉపన్యాసాలు మరియు ఆహార పదార్థాల ప్రదర్శనలు చేసారు. పోషకాహారం అనేది ప్రస్తుత మరియు తరువాతి తరాల మనుగడ, ఆరోగ్యం మరియు అభివృద్ధికి సంబంధించిన సమస్య. తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తాయి మరియు వారి తదుపరి జీవితంలో మధుమేహం మరియు గుండె జబ్బులు వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. పిల్లలకి మంచి పోషకాహార తో కూడిన ఇచ్చినట్లయితే ఎలాంటి లోపం లేకుండా ఎక్కువ ఐ క్యు మరియు బలమైన అభిజ్ఞా సామర్థ్యాన్ని కలిగి ఉంటారు, తద్వారా వారి పాఠశాల పనితీరు మరియు తరువాత వారి తదుపరి జీవితంలో ఉత్పాదకతను ప్రభావితం చేస్తారు. ఇప్పటి ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీ నుండే పిల్లల యోగక్షమాల గురించి పౌష్టికమైన ఆహారం ఇచ్చుటలో ముందుంటుందని వారిని ఎల్లవేళలా ఆహార పౌష్టిక విషయాలలో మంచి పోషకాహారాలు అందిస్తూ పిల్లల బాగోగులు చూసుకుంటుంది. బాలామృతం ఎగ్స్ పాలు మధ్యాహ్న భోజన పథకంలో ఆహారం ఇస్తూ కూడా వారి యొక్క పౌష్టిక శక్తిని పెంచుతూ నేటి బాలలే



(రేపటి పౌరులు)రేపటి యువభారత్ ను నిర్మించుటలో ముందుంటున్నాయి. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జాతీయ పోషకాహార వారోత్సవం నిర్వహించబడుతుంది. 2017 జాతీయ పోషకాహార వారోత్సవం యొక్క థీమ్ "ఆప్టిమల్ ఇన్ఫాంట్ %ಡ% యంగ్ చైల్డ్ ఫీడింగ్ ప్రాక్టీసెస్: బెటర్ చైల్డ్ హెల్త్". ఈ వార్షిక కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం ఆరోగ్యం కోసం పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, ఇది అభివృద్ధి, ఉత్పాదకత, ఆర్థిక వృద్ధి మరియు చివరికి జాతీయ అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అయాలు పి పద్మ డి ఎమెలియా, ఎం స్వరూపరాణి, కే.రహేళ, జి కోమలత వి జ్యోతి ఎల్ ప్రియాంక ఏఎన్ఎం, ఆశా వర్కర్స్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయ్ మరియు కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్, కాంగ్రెస్ అధ్యక్షుడు ల్యాదల్ల సంపత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమెంట్ మరియు తదితరులు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది.

# బాలాజీ బంజారా కాలనీలో ఘనంగా వినాయకుని మండపం లో కుంకుమ పూజా కార్యక్రమం మహిళలచే





హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 3 న్యూస్

గుండ్లసింగారం బాలాజీ బంజారా కాలనీ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం మహిళలచే అయ్యగారు యోగి శర్మ తో ఘనంగా కుంకుమ పూజ చేయించిన కమిటీ అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ ఆధ్వర్యంలో బాలాజీ బంజారా కాలనీ సాంప్రదాయ పద్ధతిగా నిర్వహించి పూజ విగ్రహ దాత కోర్ర విమల జెట్ మాల్, సుమా ప్రసాద్ ,ప్రమోద్, షెడ్డు ధాత భూక్య రజిత కిరణ్ భవాని కిషోర్ చంద్రకళ కిషన్ స్టేజి దాత, భూక్య రాధా రాజు నాయక్ ,బిల్డర్ , డెకరేషన్ ,దాత లకావత్ రాజ్ కుమార్ ,కమిటీ సభ్యులు బోడ బాలమణి రాజేందర్, సునీత మోహన్ , పోరిక వనిత రవి నాథ్ భూక్య మౌనిక మురళి, నునావత్ మానస రవి, గుగులోతు పావని వెంకన్న నాయక్ ,కార్పొరేటర్ లావుడియా అనుష రవి నాయక్, భూక్య సునీత మోహన్ నాయక్, జాను తిరుపతి, నునావత్ జయంతి జవహర్ లాల్, గుగులోతు నీల శ్రీనివాస్ , పోరిక ఈశ్వర్ సింగ్ అలావత్ విమల తేజ, లావుడియా శారద కల , నునావత్ రమేష్ నాయక్ ప్రమీల, అజ్మీర వెంకటేష్, జరుపుల రాధిక బాలు నాయక్ , భూక్య చిట్టి , భూక్య అరుణ ,నునావత్ కమల రమేష్ , బానోత్ సునీత, గుగులోతు గీతా కిరణ్ , బానోత్ రజిత రవీందర్, భూక్య రజిత కిరణ్, భూక్య భవాని కిషోర్ , బానోత్ ఝాన్సీ యాకుబ్, రాజేశ్వరి విజయ్ రమేష్ నునావత్ బుజ్జి లచ్చు , అజ్మీర రక్మ , బానోత్ షీలా శ్రీను, భూక్య సరిత విక్రమ్ సింగ్, లకావత్ వసంత , గోదారి ,లాలూ శాంతి, బద్రి కిషన్, కవిత వెంకటేష్ ,శారద శంకర్, బాబురావు బుజ్జి ,షీలా రమేష్, మంగా నరసింహ ,తిరుపతి, చౌక్లీ మంజి ,అనిల్ వినోద్ స్వర్ణ , రాజమ్మ హరిలాల్ ,లలిత రామచందర్ నాయక్, ప్రతాప్ బుజ్జి ,శ్రీను కవిత, రజిని పవన్ ,బద్రి ,భారతి తేజ, రేణుక హనుమంతు ,రజిని రవీందర్, శివ ,చంద్రకళా కిషన్, రాజేశ్వరి ,సుజాత చిన్ని ,అనుష పాప , బాలాజీ అనిత , సంతోష్ అనిత ,సాయి చరణ్, రాహుల్, అనూష్ ,దిలీప్ ,విగ్నేష్ నాయక్, లావుడియా అంబికా రామచందర్, సందీప్, కమల దేవరాజ్, సదానందం, హాసిలి , కమల బాలు, తిరుపతి మాలతి , సునీత వీరన్న, స్వాతి లాలు , బిక్షపతి, పులి రాజు, లోకేష్, ఎస్ వి ఆర్ హాస్టల్ మేనేజ్మెంట్ మంజుల ఏకశిలా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి వై ఫ్రెండ్ కాలేజ్ చైర్మన్ రాజేందర్ రెడ్డి రఘుపతి మూడెత్తుల రవి ఎక్స్ ఆర్మీ మొదలైన వారు గ్రామ ప్రజల సహకారంతో ప్రతిరోజు అనునిత్యం కార్యక్రమం చేసుకుంటూ వినాయకునికి భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం ప్రతిరోజు మండపం వద్ద ఉండి చూసుకుంటున్న యూత్ మరియు మహిళలకు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రేపు సాయంత్రం లడ్డు వేలం పాట కార్యక్రమము ఉంటుంది కావున వేలంపాటలో ప్రజలందరూ తప్పకుండా పాల్గొనాలని లడ్డు వేలంపాట దక్కించుకోవాలని ఆ దేవుని ఆశీస్సులు మీ పై ఉండాలని కోరుకుంటూ కమిటీ తరపున తెలియజేస్తున్నాము జై వినాయక జై జై వినాయక

# చిన్నారులకు ఆట పాటలతో, ఆటవస్తువులతో విద్యను, పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అన్నారు.





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. చిన్నారులకు ఆట పాటలతో, ఆటవస్తువులతో విద్యను, పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అన్నారు బుధవారం లాల్ గడి మలక్ పేట్ లోని హెచ్.బి.ఎల్ భగీరథ్ బాలల వికాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు హాజరవుతున్నారా అన్ని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని బడికి తీసుకురావాలని అదనపు కలెక్టరు సూచించారు. గర్భిణీ మహిళలు ఎంత మంది వస్తున్నారని, వారికి గుడ్లు పౌష్టికాహారం తప్పని సరిగా అందిచాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. పుట్టినరోజు ఉన్న విద్యార్థులకు బొమ్మలను కానులను అదనపు కలెక్టరు అందించారు. అంగన్ వాడీ సెంటర్లలో త్రాగునీరు, టాయిలెట్స్ ఎల్ట్రిసిటి మెయింటెనెన్స్ బాగున్నాయని అంగన్ వాడీ టీచర్లను అదనపు కలెక్టరు అభినందించారు.

# హైకోర్ట్ కు మరోసారి కేసీఆర్, హరీష్ రావు

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

నిన్న పిసి గోష్ కమిషన్ ఆధారంగా తదుపరి విచారణ వరకు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు.. తాజాగా ఎన్ డి ఎస్ ఏ రిపోర్టు ఆధారంగా సిబిఐ ఎంక్వయిరీ కోరుతూ కేంద్రానికి ప్రభుత్వం లేఖ.దీంతో దీంతో పిసి గోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో ,మరోసారి హైకోర్టులో కెసిఆర్ హరీష్కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో , మరోసారి హైకోర్టులోకేసీఆర్ హరీష్న్యాయవాదులు మెన్షన్ చేసే అవకాశం



## మట్టి వినాయక విగ్రహాల నిర్వహకులకు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం: రమేష్ రాథోడ్




**నివాస్ న్యూస్ పాల్వంచ**

హైందవ సంస్కృతి పరిరక్షణ పర్యావరణ హాని చేయని,జీవ వైవిధ్యం కోసం కృషి చేస్తూ పాల్వంచ పట్టణ పరిధిలో గణేష్ గ్రౌండ్,కేటీపియస్ ఏ-కాలనీ లో ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహ దాత రామి శెట్టి వెంకటకృష్ణారావు. కమిటీ అధ్యక్షులు భానోత్ వీరన్న,ప్రధాన కార్యదర్శి చెరుకు అశోక్ కుమార్,బొల్లం నవీన్,చెరుకు ఢిల్లిసత్య, ఆడేపు.అనూరప్,గోపాల పురపు.కమల్,ఎల్లంపల్లి భార్గవ్ సభ్యులకు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అందరూ డిజే లు వాడకుండా వినాయక చవితి నవరాత్రులు నిర్వహించడం గొప్ప విషయం అనీ కొనియాడారు.వారికీ అభినందనలు తెలుపుతూ శాలువా,పూల మొక్కలతో సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు బాలినేని సత్య నారాయణ,క్వాలిటీ కిరణ్ కుమార్.తేజావత్ మోహన్. శంకర్ రాథోడ్ తదితరులు పాల్గోన్నారు

## ఏ హెచ్ ఎస్ గొందిగూడెం హెచ్ఎం లోడిగా రామారావు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు ఉపాధ్యాయులు



**నివాస్ న్యూస్ అశ్వాపురం**

సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వాపురం వారు అందించే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆశ్రమ ఉన్నత పాఠశాల గొందిగూడెం ప్రధానోపాధ్యాయులు లోడిగా రామారావు ఎంపికైనట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం అధ్యక్షులు సత్య ప్రకాష్ తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం మంచి ఫలితాల కోసం విశేషంగా కృషి చేసినందుకు గాను ఈ గుర్తింపు దక్కింది. ఈ అవార్డు కార్యక్రమము ప్రభుత్వ జూనియర్ కళాశాల మణుగూరు నందు నిర్వహిస్తున్నట్లు,ప్రతి ఒక్కరు సమయానుకూలంగా హాజరై అవార్డు స్వీకరించవలసిందిగా నిర్వాహకులు తెలిపారు.

## సాగర్ గేట్లు మూసివేత

విజయపురిసౌత్ : శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి వరద ప్రవాహం తగ్గడంతో బుధవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేశారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.10 అడుగుల వద్ద ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 312.5050 టీఎంసీలు కాగా ప్రస్తుతం 300.8385 టీఎంసీలుంది. ప్రధాన విద్యుదుత్పాదన కేంద్రం ద్వారా 34,307 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా, కుడి కాల్వ ద్వారా 10 వేల క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 5,654 క్యూసెక్కులు, ఎస్ఎల్బిసి ద్వారా 2400 క్యూసెక్కులు, లోలెవెల్ కెనాల్‌కు 300 క్యూసెక్కులు, మొత్తంగా ప్రాజెక్టు నుండి అవుట్‌ఫ్లోగా 52,661 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు ఇన్‌ఫ్లోగా 52,661 క్యూసెక్కులు వస్తోంది

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం రెండవ ముఖ్యమంత్రి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

డిప్యూటీ సీఎం-పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం ని ప్రారంభించారు .

## బుగ్గేటిపల్లి కమలాపురంలో నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

కమలాపురం నియోజకవర్గం బుగ్గలేటిపల్లిలో కమలాపురం నియోజకవర్గ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నాను. సెప్టెంబర్ చివరినాటికి పార్టీలోని అన్నిస్థాయిల్లో కమిటీలను పూర్తిచేసి, అక్టోబర్ నుంచి పార్టీ బలోపేతంపైనే దృష్టిసారిస్తాం. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన వారికి గుర్తించి పదవులు ఇస్తాం. అహంకారంతో కాదు, ప్రేమ, ఆప్యాయతలతో మనం ప్రజల మనసులను గెలవాలి. జగన్ ను కలవడానికి వైసిపి కార్యకర్తలు విఐపి పాస్ తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి అని ఈ సందర్భంగా వివరించాను.

## ఎయిర్పోర్టులో భారీగా గంజాయి స్వాధీనం23 ఏళ్ల మహిళ అరెస్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

బ్యాంకాక్ నుండి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న హైదరాబాద్కు చెందిన 23 ఏళ్ల మహిళను రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. ఆమె వద్ద 3.1 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు రూ.3 కోట్లుగా అంచనా. ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

### కులాల మధ్య చిచ్చు పెడుతున్న సోయం బాబురావు,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి గిరిజన ప్రజాసంఘాల డిమాండ్





హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 3 న్యూస్ హన్మకొండ: లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సోయం బాబురావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లగం వెంకట్రావు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భానోతు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని వారు అన్నారు గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందని అన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారని ఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు.అయినా సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లాంటి కొంత మంది పరిష్కారం కానీ రాజ్యాంగ వ్యతిరేక డిమాండ్ ను పదే పదే ముందుకు తెస్తూ న్యాయస్థానాల్లో కావాలని కేసులు వేస్తూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. వీరికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కోట్లాదిమంది ఆదివాసి గిరిజనుల హక్కులను, షెడ్యూల్ ప్రాంత రాజ్యాంగ హక్కుల్ని కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 కు వ్యతిరేకంగా పోరాడాలని హితవుపలికారు. షెడ్యూల్ ప్రాంతంలో 100% స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ కల్పిస్తూ గత 25 ఏళ్లుగా అమలైన జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టి వేసి ఐదేళ్లు గడుస్తున్నా కొత్త జీవో కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఎందుకు పోరాడటం చేయలేదని నిలదీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 1/70 చట్టం, పీసా చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల భూములు, అటవీ సంపదను బడా కార్పొరేట్లకు, భూస్వాములకు కట్టబెడుతున్నా ఆ పార్టీలోని గిరిజన ప్రజాప్రతినిధులు ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. గిరిజన బంధు తరహాలో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తాం, ప్రతి గిరిజన గూడెం, తండాల పంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ఇస్తాం, పోడు భూములకు హక్కులు కల్పిస్తాం, మైదాన ప్రాంతంలో ఐటిడీఏలను నిర్మిస్తాం, రిజర్వేషన్లను 10 నుండి 12 శాతానికి పెంచుతామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 15 రకాల హామీలపై గిరిజనులు పోరాడకుండా దృష్టిని మళ్లించడానికే కుట్రపూరితంగా ఆ పార్టీ వ్యవహరిస్తుందనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోడ ప్రకాష్ అంగోతు నవీన్. లకవత్ శ్రీనాధ్. వంకుడోతూ మహేష్. భూక్య పవన్. అది. నరేందర్. దేవేందర్. దాసు. తదితరులు పాల్గొన్నారు

## నాగారంలో అక్రమ కట్టడాలు.. చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాల దందా జోరుగాసాగుతోంది.రాజకీయ నాయకుల ఒత్తిడా, లేక అధికారులనిర్లక్ష్యమా అన్న ప్రశ్నలు స్థానిక ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.మున్సిపాలిటీటౌన్ ప్లానింగ్ సిబ్బంది కళ్ళముందే నిబంధనలకు విరుద్ధంగాజరుగుతున్న నిర్మాణాలను పట్టించు కోవడంలేదని ప్రజలుఆరోపిస్తున్నారు.ముఖ్యంగా తొమ్మిదవ వార్డులోని ఎస్.వి.నగర్ప్రధాన రహదారిపై ఒక పాత భవనం పైఅనుమతులకుమించినిర్మాణంజరుగుతున్నా, అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. “ఆ కట్టడం మున్సిపల్ సిబ్బందికి కనబడడంలేదా?లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?భారీగా మామూళ్లు ముట్టాయా?”అంటూ స్థానిక ప్రజలునిప్పులుచెరుగుతున్నారు.ఈఅక్రమకట్టడాలపై తక్షణమేచర్యలుతీసుకోవాలని,వాటినిప్రోత్సహిస్తున్న అధికారులపై కఠినచర్యలుతీసుకోవాలనిప్రజలుడిమాండ్ చేస్తున్నారుఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు...

## ఏజెన్సీ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**



కొన్ని ఏళ్లుగా గుడిసెల్లోనే గడిపిన గిరిజనుల జీవితాల్లో కొత్త వెలుగులు నిండనున్నాయి, భద్రాది కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వేదిక కానుంది ఈ పథకం కింద నిర్మించిన ఇండ్ల గృహప్రవేశ మహోత్సవం బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదిగా జరగనుంది., ఈ నేపథ్యం లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల బాట పట్టారు. బుధవారం మహబూబ్ నగర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నా రు. ఇవాళ ఉదయం 11గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండల పరిధిలోని వేములకు ముఖ్యమంత్రి బయలుదేరుతారు. ఉదయం 11.30గంటల సమయంలో వేముల శివారులోని ఎస్‌జీడీ ఫార్మా రెండో యూనిట్‌ను ప్రారంభిస్తారు. 12.30 గంటల ప్రాంతంలో అక్కడి నుంచి బయలుదేరి భద్రాచలం కొత్తగూడెం జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్తారు. ఇదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి, పర్యటిం చనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం చంద్రుగొండకు హెలీకాప్టర్ ద్వారా చేరుకుంటారు. ఆ తర్వాత 2.35 నుంచి 2.50 గంటల వరకు బెండాల పాడులో నిర్మించిన ఇంది రమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 2.50 నుంచి 3.05 గంటల వరకు ఇక్కడ నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. అక్కడి నుంచి దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకొని ప్రసంగిస్తారు. సాయంత్రం 4.25 గంటలకు చంద్రుగొండలోని హెలీ ప్యాడ్ నుంచి బయలుదేరి 5.40 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఢిల్లీ పర్యటనకు వెళ్లుతుండడం విశేషం. సీఎం రేవంత్ ఆదేశాల మేరకే ఈ ఇద్దరు నేతలు ఢిల్లీ పర్యటనకు వెళుతున్నట్లు సమాచారం. భారీ వర్షాల వల్ల కలిగిన ఆస్తి, పంట నష్టాలతోపాటు యూరియా కొరత సమస్య పై భట్టి, తుమ్మల కేంద్ర మంత్రులను కలిసి నివేదిక సమర్పించనున్నారు. ఆస్తి, పంట నష్టాలకు కేంద్ర సాయం అందించాలని, యూరియా కొరత సమ స్యను పరిష్కరించాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్‌ను, ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి వారు కోరనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తం పోలీస్ అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## టీఎన్జీవో రాష్ట్ర కమిటీ నేత గంగవరపు బాలకృష్ణ గారి తల్లి గారి సంవత్సరిక కార్యక్రమం




**నివాస్ న్యూస్ ప్రతినిధి** టీఎన్జీవో రాష్ట్ర కమిటీ నేత గంగవరపు బాలకృష్ణ గారి తల్లి గారి సంవత్సరిక కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా డాక్టర్ సుబ్బారావు గారు టీఎన్జీఎస్ రాష్ట్ర నేత జమ్మి జైపాల్ గారు మెడికల్ డిపార్ట్మెంట్ ప్రవీణ్ గారు తెలంగాణ ఉద్యమకారుడు గోవింద్ గారు రాష్ట్ర విద్యార్థి నేత దామల సత్యం గారు తదితరులు హాజరై చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు..

# ఆర్థిక సవాళ్లున్నా తగ్గేదేలే!

**ఎప్రిల్-జూన్‌లో 7.8% వృద్ధి సాధించాం10 సెమీకండక్టర్ ప్రాజెక్టుల్లోకి రూ.1.58 లక్షల కోట్లు**
**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ తొలి దేశీయ తయారీ చిప్ ఆవిష్కరణ**
**మేకిన్ ఇండియా తొలి బిట్ చిప్‌ను ప్రధాని మోదీకి అందజేస్తున్న కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్**



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

ఢిల్లీ: త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సాధించిన జీడీపీ వృద్ధి గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఢిల్లీలోని యశోభూమిలో 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, ఆర్థిక సవాళ్లున్నా తొలి త్రైమాసికంలో మన దేశం 7.8 శాతం వృద్ధి రేటు సాధించింది. ఈ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొనడం సంతోషంగా ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు మనతో కలిసి వస్తున్నాయి. మన దేశం త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది' అని అన్నారు.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా..

అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థిక స్వార్థం వల్ల మనకు ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని తెలిపారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు తరలి రావాలని.. ఇక్కడి నుంచి ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని పిలుపునిచ్చారు. భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. వృద్ధి కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ కనిపిస్తోందన్నారు. భారత్‌లో తయారైన ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ప్రపంచ దేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తుందని పేర్కొన్నారు.

సెమీకాన్ ఇండియా–2025 సదస్సులో ప్రసంగిస్తున్న మోదీ తొలి మైక్రో చిప్ మోదీకి అందజేత

ఇండియా సెమీకండక్టర్ మిషన్ తదుపరి దశలో 18 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.58 లక్షల కోట్ల) 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులు మన దేశంలో రాబోతున్నాయని మోదీ వెల్లడించారు. డిజైన్ అనుసంధానిత ప్రోత్సాహక(డీఎల్ఐ)పథకం లక్ష కోట్ల డాలర్ల అంతర్జాతీయ చిప్ మార్కెట్‌ను సైతం అందిపుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీకాన్ ఇండియా సదస్సులో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, జితిన్ ప్రసాద, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. మేకిన్ ఇండియా తొలి మైక్రో చిప్‌ను ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అందించారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# తెలంగాణలోకి సీబీఐ ఎంట్రీ! సీబీఐ చేతికి మూడు కీలక కేసులు!




హైదరా బాద్ నివాస్ న్యూస్ ప్టెంబర్ 3

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకునేం దుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ సర్కార్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే తెలంగాణలో రెండు కేసులను సీబీఐ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి కేసుకు సంబంధించి సీబీఐ విచారణకు ప్రభుత్వం సిఫారసు చేసిన విషయం తెలిసిందే.

గతంలో మంథనిలో న్యాయవాద దంపతులను హత్య చేసిన ఘటనకు సంబంధించిన కేసు కూడా సీబీఐతో విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఈ రెండు కేసులపై ప్రస్తుతం సీబీఐ విచారణ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసును కూడా సీబీఐకి అప్పగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకునే అవకా శాలు కనిపిస్తున్నాయి. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఈ మేరకు సిట్ దర్యాప్తును పరిశీలించడంతోపాటు సాధ్యాసాధ్యాలపై న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్ పేరుతో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ ఎస్ఐబీ,లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు నేతృత్వంలో మాజీ అడిషనల్ ఎస్పీ ప్రణీత్‌రావు బృందం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడింది. దేశ భద్రతకు భంగం కలిగించే విధంగా ట్రాయ్‌కు తప్పుడు సమాచారం అందించారు.

పలు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రముఖ రాజకీయ పార్టీల నేతల ఫోన్ నెంబర్లనుసైతం ట్యాపింగ్ చేయించినట్లు తేలింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్సనల్ అసిస్టెంట్, ఆఫీస్ బేరర్లు సహా ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఫోన్లను ట్యాప్ చేశారు.

వీరి మధ్య జరిగిన సంభాషణలు విన్నట్లు ఇప్పటికే సిట్ గుర్తించింది. ఈ మేరకు బండి సంజయ్ సహా రాష్ట్ర బీజేపీ కార్యాల య బేరర్ల స్టేట్ మెంట్లను సిట్ రికార్డు చేసింది.పదవీ విరమణ పొందిన ఓఎస్డీ హోదాలో ఉన్న ప్రభాకర్ రావు,,ను ఫోన్ లీగల్ ఇంటర్‌సెప్షన్ కు డిజిగ్నేటెడ్ అథారిటీగా నియమించడం కూడా కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగానే జరిగినట్లు తెలిసింది.

ఈ హోదాలో కేవలం ఏడు రోజుల వరకు మాత్రమే అనుమానిత ఫోన్లపై నిఘా పెట్టేందుకు అవకాశం ఉంటుంది. గడువు ముగిస్తే మళ్లీ రివ్యూ కమిటీ అను మతి తీసుకోవాలి. కానీ, ప్రభాకర్ రావు బృందం అందుకు విరుద్ధంగా వ్యవహరించి ఇష్టం వచ్చినట్లు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో కేవలం పదిహేను రోజుల్లోనే రాజకీయ ప్రము ఖులతోపాటు సుమారు 618 ఫోన్ నెంబర్లు ఉన్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో ఎంత మంది ఫోన్లు ట్యాప్ చేశారనే వివరాలను రాబట్టాలంటే సీబీఐ దర్యాప్తు అవసరం అనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# రోజు కూలీలనూ బ్యాంకు సేవల పరిధిలోకి తేవాలి రాష్ట్రపతి.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 3 జ్యోతివెలిగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. చిత్రంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి, మంత్రి గీతాజీవన్ తదితరులు రోజు కూలీలనూ బ్యాంకు సేవల పరిధిలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సూచించారు. చెన్నైలో మంగళవారం జరిగిన సిటీ యూనియన్ బ్యాంకు 120వ వ్యవస్థాపక వేడుకలను రాష్ట్రపతి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు, గ్రామీణ ఆర్థికాభివృద్ధికి బ్యాంకింగ్ రంగం ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సకాలంలో రుణాలు అందించి వ్యవసాయం రంగం లాభదాయకంగా ఉండేందుకు దోహదపడాలని తెలిపారు. అంకుర సంస్థల నుంచి స్మార్ట్‌సిటీల వరకు పలు మార్గాల్లో ప్రభుత్వానికి, ప్రజలకు బ్యాంకులు సహకరించవచ్చని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత్ స్థూల దేశీయోత్పత్తి వృద్ధి 7.8 శాతానికి పెరిగిందన్నారు. ప్రైవేటు బ్యాంకుల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.

# ఒకే విమానంలో రేవంత్, హరీష్ ప్రయాణం

**అప్పటినుంచే పార్టీలో అంతర్గత కుట్రలు**
**హరీష్ రావు ట్రబుల్ షూటర్ కాదు.క్రియేటర్**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్**
**పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా**
**హరీశ్, సంతోష్ లు తమ ఇళ్లను బంగారుమయం చేసుకుంటే... అది బంగారు తెలంగాణా అవుతుందా అని ప్రశ్న**




హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

పార్టీలో అంతర్గత కుట్రలు జరుగుతున్నాయని, రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ఒకే విమానంలో ప్రయాణించిన తర్వాతే తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్ర ప్రారంభమైందని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వారి మధ్య రహస్య ఒప్పందం ఉందని, బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకోవడమే వారి లక్ష్యమని ఆరోపించారు. హరీశ్ రావును ట్రబుల్ షూటర్ కాదు ట్రబుల్ క్రియేటర్ అని కవిత తీవ్రంగా విమర్శించారు. అనేక మంది సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, రఘునందన్ రావు, విజయశాంతి, ఈటెల రాజేందర్ వంటి వారు హరీశ్ రావు వల్లే పార్టీకి దూరమయ్యారని ఆరోపించారు. దుబ్బాక ఓటమికి కూడా హరీశ్ రావే కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు.

పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా...

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు పతాక స్థాయికి చేరాయి. కల్వకుంట్ల కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి పార్టీలో జరుగుతున్న అంతర్గత కుట్రలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె ప్రధానంగా హరీశ్ రావు, సంతోష్ రావులను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని, ప్రజా సమస్యలపై మాట్లాడితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుగా చిత్రీకరించారని ఆమె ఆరోపించారు. పార్టీ పెద్దలు ఈ విషయాలపై పునరాలోచించాలని కోరారు.

విమర్శల వలయం!

తాను బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌పై ఒత్తిడి తెచ్చానని, సామాజిక తెలంగాణా అనడంలో తప్పేముందని కవిత ప్రశ్నించారు. ఈ నినాదం కేసీఆర్ నుంచే తాను నేర్చుకున్నానన్నారు. హరీశ్ రావు, సంతోష్ రావులు తమ ఇళ్లను 'బంగారు'మయం చేసుకుంటే, అది బంగారు తెలంగాణా అవుతుందా అని ఎద్దేవా చేశారు. పార్టీలో జరుగుతున్న కుట్రల గురించి తాను కేటీఆర్ (రామన్న)కు చెప్పినా ఆయన ఒక్క మాట కూడా మాట్లాడలేదని, కేసీఆర్ బిడ్డకే అన్యాయం జరిగితే మిగతావారికి ఏం న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.

తండ్రికి హెచ్చరిక... అన్నకు అభ్యర్థన!

కవిత తన తండ్రి కేసీఆర్‌కు, సోదరుడు కేటీఆర్‌కు భావోద్వేగపూరిత విజ్ఞప్తి చేశారు. 'నానా... దయచేసి మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి' అంటూ కేసీఆర్‌ను కోరారు. 'అన్నా... హరీశ్ రావు, సంతన్నలను పక్కనపెడితేనే పార్టీ బతుకుతుంది. మీకు కూడా నా పరిస్థితే ఎదురవుతుంది. జాగ్రత్తగా ఉండండి' అని కేటీఆర్‌ను హెచ్చరించారు. ప్రాణం పోయినా కేసీఆర్ లేదా కేటీఆర్‌కు హాని జరగాలని కోరుకోనని, ఎన్ని జన్మల పుణ్యం ఉంటే కేసీఆర్ వంటి తండ్రి దొరుకుతారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో తన రాజీనామా లేఖను సమర్పించినట్లు ఆమె ప్రకటించారు.

# రెడీమేడ్ దుస్తుల నూతన యూనిటీతయారీ కంపెనీ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్






ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ప్రారంభం అనంతరం అక్కడ పనిచేసే మహిళా సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించాను. మహిళలు, పురుషులు సమానమని నమ్మే పార్టీ, ప్రభుత్వం.. ఎన్డీయే, తెలుగుదేశం. మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ సమాజం బాగుపడుతుంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్, దగ్గర నుంచి చంద్రబాబు, వరకు మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా చెప్పాను.

# హరీష్‌రావు 2018 ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యేకి 20 నుంచి 25 లక్షలు ఇచ్చాడు ఎక్కడివి ఆ డబ్బులు కవిత



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

2018 ఎన్నికలలో హరీష్ రావు ప్రత్యేకంగా ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థికి 20– 25 లక్షలు ఇచ్చాడు.. ఎక్కడివి ఆ డబ్బులు ఆయన దగ్గర..? కాళేశ్వరం నుండి సంపాదించినవి కాదా..?

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన గ్రామ పంచాయతీ కార్యదర్శి



మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం గ్రామ కార్యదర్శి వెంకటస్వామి 20వేల రూపాయలు డిమాండ్ చేయడంతో బాధితుల వద్ద నుండి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# ఏపీలో మూడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొత్త ప్రిన్సిపాళ్ల నియామకం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

ఏపీలో నాలుగు బోధానాసుపత్రులకు సూపరింటెండెంట్ల నియామకం విజయనగరం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ దేవి మాధవి అనంతపురం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ విజయశ్రీ మచిలీపట్నం జిజి హెచ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ సౌమిని నియామకం ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ జె. కిషోర్ ను పదోన్నతిపై శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపరింటెండెంట్ గా నియామకం విజయనగరం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అప్పల నాయుడును శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ విజయనగరం బోధనాసుపత్రి సూపరింటెండెంట్ గా బదిలీ నంద్యాల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. మల్లీశ్వరి అనంతపురం జిజిహెచ్ సూపరింటెండెంట్ గా బదిలీ.

# రాష్ట్రపతి కోరిన అంశాలపై రాజ్యాంగ నిబంధనలను మాత్రమే వివరిస్తాం

## బిల్లుల ఆమోదం వివాద వ్యాజ్యంలో సుప్రీంకోర్టు వెల్లడి



డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

దిల్లీ రాష్ట్ర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలపడంలో తనకు, గవర్నర్లకు న్యాయస్థానం కాల వ్యవధి నిర్ణయించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వివరణ కోరిన అంశాలకుగాను రాజ్యాంగ నిబంధనలు ఏమి చెబుతున్నాయో వాటిని మాత్రమే వివరిస్తామని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. విడి విడి కేసుల వివరాల్లోకి వెళ్లబోమని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందుర్కర్ సభ్యులుగా ఉన్నారు. బిల్లుల ఆమోద వివాద వ్యాజ్యంపై ఆరో రోజున తమిళనాడు తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి, పశ్చిమ బెంగాల్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు నిరవధికంగా నిలిపివేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాలను ఆశ్రయించరాదన్న కేంద్ర ప్రభుత్వ వాదనను వారు తోసిపుచ్చారు. పాలనాపరమైన అంశాల్లో కేంద్ర మంత్రి వర్గం సిఫార్సుల మేరకు రాష్ట్రపతి, రాష్ట్ర క్యాబినెట్ సూచనల మేరకు గవర్నరు నడుచుకోవాల్సి ఉంటుందని, వారు తమకు తాముగా స్వీయ నిర్ణయాలు తీసుకోలేరని పేర్కొన్నారు. అయితే, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే వారికి విచక్షణాధికారాలు ఉంటాయని తెలిపారు. రాజ్యాంగ అధికరణం 200లో పేర్కొన్నట్లుగా తమ వద్దకు వచ్చిన బిల్లులను ఆమోదించడం, లేదా పునఃపరిశీలనకు పంపించడం, లేదా తిరస్కరించడమో చేయాలన్నారు. గవర్నర్లు అయితే తమ వద్దకు వచ్చిన బిల్లులను రాష్ట్రపతి పరిశీలన కోసం నిలిపి ఉంచవచ్చని, నిరవధికంగా మాత్రం ఆపివేయరాదని వాదించారు. బుధవారం కూడా ఈ కేసు విచారణ కొనసాగనుంది.

# రాష్టానికి చేరుతున్న యూరియా 32 వేల టన్నుల స్టాక్.

## నిత్యం 5 వేల టన్నులకు పైగా సరఫరా
## రాష్ట్రవ్యాప్తంగా 32 వేల టన్నుల స్టాక్
## రైతులు ఆందోళన చెందొద్దంటున్న అధికారులు




హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

హైదరాబాద్ : రాష్ట్రంలో యూరియా కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల కోటా 1.50 లక్షల టన్నుల కేటాయింపుల్లో భాగంగా రైల్ల ద్వారా రోజువారీ 5 వేల టన్నులకు పైగా యూరియా సరఫరా జరుగుతోంది. మరోవైపు యూరియా కోసం సోమవారం సైతం అనేక ప్రాంతాల్లో క్యూలైన్లు, ఆందోళనలు కొనసాగాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 32 వేల టన్నుల యూరియా స్టాక్ నిల్వ ఉందని, తాజాగా 20 వేల టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం వస్తున్న యూరియాను వ్యవసాయ శాఖ, మార్క్ఫెడ్ అధికారులు సమన్వయంతో జిల్లాల వారీగా ప్రాథమిక సహకార సంఘాలకు రవాణా చేస్తున్నారు. ఈ మొదటి వారంలో మరో 29,700 టన్నుల యూరియా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి రైల్ల ద్వారా రాష్ట్రానికి సరఫరా కానుంది. రైల్ల నుంచి వచ్చిన యూరియా స్టాక్ను లారీల ద్వారా ప్యాక్స్కు తరలిస్తున్నారు. 15వ తేదీలోగానే ఈ నెల కోటా కేటాయింపులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన నేపథ్యంలో సరఫరా వేగవంతం కావడాన్ని బట్టి రాష్ట్ర రైతుల కష్టాలకు త్వరలోనే చెక్పడే అవకాశం కనిపిస్తోంది.

రాష్ట్రంలో 32 వేల టన్నుల యూరియా స్టాక్

రాష్ట్రానికి సరఫరా జరిగిన యూరియాలో ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 32 వేల టన్నుల యూరియా స్టాక్ ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో మార్క్ఫెడ్ వద్ద 10 వేల టన్నులు ఉండగా, సొసైటీల్లో 10 వేల టన్నులు, డీలర్ల వద్ద 9 వేల టన్నులు, ఏఆర్ఎస్కేలలో అంతా కలిపి మొత్తం 32 వేల టన్నులు ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. గూడ్స్ రైల్ల ద్వారా ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్, జగిత్యాల, నాగిరెడ్డిపల్లి ప్రాంతాల్లోని రైల్వే స్టాక్ పాయింట్ల నుంచి ప్యాక్స్, డీలర్లకు చేరవేస్తున్నారు.

ఈ నెలలో వరి పొలాలకే భారీగా యూరియా అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తాజాగా కురిసిన వర్షాలతో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఈ నెల కేటాయింపులు వేగంగా సరఫరా చేస్తే సమస్య తగ్గుముఖం పట్టుందన్న ఆశాభావంలో అధికారులున్నారు.

# వరద నష్టం తక్షణసాయం రూ.200 కోట్లు

## వరదల నష్టంపై సర్కారు మంజూరు
## తీవ్రంగా ప్రభావితమైన 7 జిల్లాలకు రూ.10 కోట్ల చొప్పున
## మిగతా జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున
## రోడ్లు, వంతెనలు, కల్వర్టుల మరమ్మతుల వంటి పనులకే వాడాలని స్పష్టీకరణ



హైదర్ బాద్ నివాస్ న్యూస్

సెప్టెంబర్ 3 హైదరాబాద్, సెప్టెంబరు 3 రాష్ట్రంలో ఇటీవల వర్షాలు, వరదలతో జరిగిన నష్టానికి తక్షణసాయం కింద జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం విపత్తులశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అధిక వర్షపాతం నమోదై, భారీ నష్టం జరిగినట్టు గుర్తించిన కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల జిల్లాలకు రూ.10 కోట్ల చొప్పున.. మిగిలిన 26 జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈ నిధులను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఆర్ఎఫ్) నిబంధనల మేరకు తక్షణ మరమ్మతులు చేపట్టడానికే ఉపయోగించాలని ఉత్తర్వుల్లో జిల్లాల కలెక్టర్లకు సూచించింది. ప్రధానంగా రోడ్లు, వంతెనలు, కల్వర్టుల మరమ్మతులకు, తాగునీటి సరఫరా పరంగా ఏర్పడిన అవాంతరాలను సరిచేసేందుకు మాత్రమే నిధులను వినియోగించాలని స్పష్టం చేసింది. ఈ నిధులతో కొత్త పనులు చేపట్టొద్దని, పంట నష్ట పరిహారానికీ వినియోగించొద్దని స్పష్టం చేసింది. పనుల కోసం వినియోగించిన నిధులకు సంబం?ధించిన వినియోగ పత్రాల (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్)ను సంబం?ధిత విభాగానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో సూచించారు.ఆగస్టు 25 నుంచి 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 50 సెం.మీ కన్నా ఎక్కువగా వర్షపాతం నమోదవ్వగా, మిగతా జిల్లాల్లో 25-40 సెం.మీ మేర వర్షపాతం నమోదైంది. ఫలితంగా జిల్లాల్లో మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లడంతో పాటు, పంట నష్టం, ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయని గుర్తించినట్టు జిల్లాల నుంచి సమాచారం వచ్చిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అసాధారణ మరణాలపై పరిశీలన

గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో రెండు నెలలుగా నమోదవుతున్న అసాధారణ మరణాలపై రాష్ట్ర వైద్య బృందం డీఎంఈ డాక్టర్ రఘునందన్ నేతృత్వంలో బుధవారం పరిశీలించింది. ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరం, నిర్ధారణ కాని ఇన్ఫెక్షన్ వ్యాధులతో ఇప్పటి వరకూ 30 మంది మృతి చెందారని బృందానికి జిల్లా అధికారులు తెలిపారు. మృతికి కారణాలపై గుంటూరు మెడికల్ కాలేజీ ఆరు విభాగాల నిపుణులు పరిశీలించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, స్థానిక వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణ్ ఇతర అధికారులు పరిశీలనలో పాల్గొన్నారు.

# ఎన్నికల వాయిదాకే మొగ్గు

## స్థానిక ఎన్నికలు రెండుమూడు నెలలు వాయిదా వేసే యోచన
## అందుకోసం హైకోర్టుకు వెళ్లే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం!
## రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం రాకపోవటమే ప్రధాన కారణం



హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశం ఎటూ తేలకపోవడంతో.. వాటిని మరో రెండుమూడు నెలలు వాయిదా వేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. అందుకోసం హైకోర్టును ఆశ్రయించాలనే ఆలోచనతోప్రభుత్వం ఉన్నట్టుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నెల 30వ తేదీలోగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని గతంలో హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. కోర్టు ఆదేశాలను అమలుచేయటం ఇప్పటికిప్పుడు సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

రిజర్వేషన్లు తేలకపోవటంతో..

స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ అసెంబ్లీలో ఇటీవల బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపిన విషయం తెలిసిందే. ఈ బిల్లుపై గవర్నర్ న్యాయ సలహా కోరుతూ న్యాయ నిపుణులకు పంపించినట్లు తెలిసింది. దీంతో బిల్లుపై నిర్ణయం తీసుకోడానికి రాజ్‌భవన్‌కు కొంత సమయం ఇచ్చి వేచిచూడాలనే యోచనతో ప్రభుత్వం ఉన్నట్టుగా అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది. ఒకవేళ రాజ్‌భవన్ నుంచి ఈ బిల్లును రాష్ట్రపతికి పంపించినా వెంటనే అక్కడి నుంచి ఏదో ఒక నిర్ణయం వెలువడే అవకాశాలు తక్కువగానే ఉన్నాయనే వాదన వినిపిస్తోంది.

అందువల్ల మరో రెండుమూడు నెలల తర్వాత బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు చెబుతున్నారు. వెనుకబడిన తరగతుల వారికి స్థానిక సంస్థల్లో విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం ముందుగా బీసీ సంక్షేమ శాఖ జీఓ ఇవ్వాల్సి ఉంటుంది. ఇది వచ్చాక పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల ఫార్ములా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో కోటా నిర్ధారణ, ప్రభుత్వపరంగా ఎన్నికల తేదీల నిర్ణయాన్ని బట్టి ముందుకు వెళ్లాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇదంతా పూర్తి కావటానికి మరికొంత సమయం పడుతుందని అంటున్నారు. మరోవైపు ప్రభుత్వపరంగా రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికల తేదీల నిర్ణయంతో సంబంధం లేకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఎన్నికల నిర్వహణ సన్నాహాలను వేగవంతం చేసింది.

# కవిత ఉంటే ఎంత పోతే ఎంత



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

ఎమ్మెల్సీ కవితపై బీఆర్ఎస్ నేతల కౌంటర్లు కొనసాగుతున్నాయి. పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత అన్న కవిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ మహిళా నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. గులాబీ పార్టీ నుంచి కవిత ఉంటే ఎంత పోతే ఎంత అని బీఆర్ఎస్ నేత గొంగడి సునీత తీవ్ర విమర్శలు చేశారు. తమకు కవిత కంటే కేటీఆర్, హరీశ్ రావే ముఖ్యమని వ్యాఖ్యానించారు. కవిత ఎవరి ప్రభావంతోనూ ఇలాంటి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

# గణేష్ మండపం వద్ద చికెన్ బిర్యానీ భోజనాలు



ఎన్ టి ఆర్ జిల్లా నందిగామ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

ఎన్ టి ఆర్ జిల్లా నందిగామలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీ నాయకులు గణేష్ మండపం వద్ద చికెన్ బిర్యానీ వడ్డించారు. దీనిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఎం ఎల్ సి.అరుణ్ కుమార్, మాజీ ఎంఎల్ఏ జగన్మోహనరావు సహా 20 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్?



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 03

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవిత ను సస్పెండ్ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నిర్ణయం యాదృచ్ఛి కంగా కాకుండా, అంతర్గత చర్చలు, వ్యూహాత్మక లెక్కలు వేసుకుని తీసు కున్న చర్యగా తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ తన కుమార్తె వ్యవహారశైలిపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేసినట్టుగా విశ్వసనీయ వర్గాల సమాచారం చెబుతోంది.

ఈ నిర్ణయం ప్రకటించే ముందు కేసీఆర్,తన సన్నిహిత నేతలతో బుధవారం ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారు. అక్కడ ఆయన కుమార్తె కవిత ప్రవర్తనపై గాఢమైన ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. కవితకు నేను తక్కువ చేశానా? నిజామాబాద్ ఎంపీగా, ఆ తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాను. మద్యం కేసులో ఇబ్బంది పడ్డప్పుడు పెద్ద లాయర్లతో పోరాడించాను. అయినా ఆమె పార్టీకి నష్టం కలిగిం చేలా ఎందుకు నడిచింది?" అని కేసీఆర్ బాధపడ్డారని సమాచారం.

కాంగ్రెస్ పార్టీకి టచ్ లో ఎమ్మెల్సీ కవిత?

సమావేశంలో కొందరు సీనియర్ నేతలు కవిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. అంతేకాక, ఆయన సూచనల ప్రకారం వ్యవహరిస్తోందని చెప్పారు. ఈ ఆరోపణలకు సంబంధించిన కొన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కూడా కేసీఆర్‌కు వివరించినట్టు వర్గాల సమాచారం.

ఈ పరిణామాల కారణంగా క్రమశిక్షణ కాపాడడం కోసం కఠిన చర్య తప్పనిసరి అయిందని భావన వ్యక్తమైంది.కవితపై చర్య తీసుకోకపోతే ఇతర నేతలు కూడా తమ అజెండాలతో ముందుకు వచ్చే ప్రమాదం ఉందని కొందరు నేతలు హెచ్చరించారు. పార్టీ లోపలి క్రమశిక్షణ కూలిపోతుందని, ఇది భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు తీవ్రమైన నష్టం కలిగించ వచ్చని వారి అభిప్రాయం. ఈ వాదనలు కేసీఆర్ నిర్ణయానికి దారితీశాయని తెలుస్తోంది.

సస్పెన్షన్ తర్వాత కవిత తదుపరి అడుగులపై కూడా చర్చ జరిగింది. ఆమె కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని, ఒకవేళ చేరితే మంత్రి పదవి కూడా దక్కవచ్చని కొందరు అంచనా వేశారు. దీనిపై కేసీఆర్ స్పందిస్తూ, "ఆమెకు మంత్రి పదవి వచ్చినా, అది చివరికి మనకే రాజకీయ లాభమే అని వ్యాఖ్యానించినట్టు సమాచారం.

కేసీఆర్ తన కుమార్తె విషయంలో కఠినంగా వ్యవహరించడం ద్వారా ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారు. తనకు పార్టీనే కుటుంబమని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా చేస్తే ఉపేక్షించేది లేదని ఈ చర్య ద్వారా చూపించారు. ఇది కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాకుండా, పార్టీ క్రమశిక్షణను బలోపేతం చేసే ప్రయత్నంగా కూడా విశ్లేషకులు భావిస్తున్నారు.

నేతల అభిప్రాయాలు, ఆధారాలు, భవిష్యత్ ప్రమాదాలను పరిశీలించిన తర్వాతే కేసీఆర్ కవితపై వేటు వేయాలని నిర్ణయిం చుకున్నట్టు తెలుస్తోంది. ఇది బీఆర్ఎస్‌లో అంతర్గత క్రమశిక్షణను కాపాడటానికి తీసుకున్న కీలక అడుగుగా నిలుస్తోంది.

# రేపు ఏపీ కేబినెట్ సమావేశం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3

సీఆర్డీఏ ప్రతిపాదనలకు ఆమోదం తెలపనున్న ఏపీ కేబినెట్. ఎస్ఐపీబీ నిర్ణయాలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం. రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు, అసెంబ్లీ సమావేశాలపై చర్చ. ఈ నెల 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ఏపీ సర్కారు.

# ప్రియుడి మోజులో పడి భర్తను, 22 ఏళ్ల కూతురిని హత్య చేసిన కసాయి తల్లి

### కూతురిని హత్య చేసి అడవిలో మృతదేహం పడేసి, చుట్టూ క్షుద్రపూజలు చేసినట్లు సృష్టించిన కిల్లర్ లేడీ



భూపాల్ పల్లి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3 జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వడితల గ్రామంలో దారుణ ఘటన భర్త పక్షవాతంతో బాధపడుతుండగా, అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న కవిత అనే మహిళ ఈ వివాహేతర సంబంధం గురించి తెలుస్తుందని భర్తను జూన్ 25న చంపి వ్యాధితో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు పూర్తి వివాహేతర సంబంధం విషయం కూతురికి కూడా ఎలాగైనా తెలుస్తుందని, ప్రియుడితో కలిసి వర్షిణి(22)ను కూడా కడతేర్చిన కసాయి తల్లి కూతురు మృతదేహాన్ని భూపాలపల్లి – కాటారం హైవే పక్కన అడవిలో పడేసి, చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి ఆధార్ కార్డు పెట్టి నరబలిలా నమ్మించిన కవిత పోలీసుల దర్యాప్తులో కవిత తీరుపై అనుమానం వచ్చి ఆరా తీయగా విస్తుపోయే నిజాలు 2 నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకున్న కిల్లర్ లేడీ.. మరో హత్య కోసం కూడా ప్లాన్ ప్రియుడిని, కవితను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపిన పోలీసులు

# కవిత - పక్కా రోడ్ మ్యాప్ !



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

భారత రాష్ట్ర సమితి నుంచి కవితను సస్పెండ్ చేశారు. బహిష్కరణ కాదు.. సస్పెన్షనే అని కొంత మంది అంటున్నారు కానీ కవిత రెండింటిని సమానంగా చూడాలని నిర్ణయించుకున్నారు. ఇక తనకు భారత రాష్ట్ర సమితితో రుణం తీరిపోయిందని డిసైడయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఇలాంటి పరిస్థితుల కోసమే ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు అనుకున్న సమయం వచ్చింది. అందుకే తన బాటలో తాను పయనించబోతున్నారు. ఎమ్మెల్సీ సహా పదవులన్నింటికీ రాజీనామా చేసి కొత్త రాజకీయ మార్గంలోకి చేరబోతున్నారు.కవిత కొన్నాళ్లుగా చేస్తున్న రాజకీయాలను విశ్లేషిస్తే ఆమె సొంత పార్టీ దారిలో ఉన్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ జాగృతిని ఆమె బలోపేతం చేసుకున్నారు. సొంత నేతల్ని తయారు చేసుకునేందుకు యువకులకు శిక్షణ ఇప్పించారు. రాజకీయంగా ఆసక్తి ఉండి అవకాశాలు రాని యువతను జాగృతి వైపు ఆకట్టుకునేలా చేశారు. కవితకు ఇప్పుడు మాస్ ఫాలోయింగ్ బీభత్సంగా ఉండకపోవచ్చు కానీ.. ఆమె పార్టీ కార్యక్రమాలు నిర్వహించడానికి అవసరమైన క్యాడర్ ను మాత్రం సమకూర్చుకున్నారు. బీసీ నినాదంతో కొంత మందిని ప్రోత్సహించారు. ఇప్పుడు వారంతా కవితకు అండగా ఉంటారు.

బీఆర్ఎస్‌లో రాజకీయ భవిష్యత్ లేదనే నిర్ణయం

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత జైలుకు వెళ్లి వచ్చిన తరవాత ఆమెను రాజకీయాల నుంచి విరమించుకోవాలని కుటుంబం నుంచి ఒత్తిడి వచ్చింది. పార్టీలో మరో పవర్ సెంటర్ ఉండకూడదన్న కేటీఆర్ లక్ష్యం, కేసీఆర్ సైతం కవిత రాజకీయాలపై అనాసక్తిగా ఉండటంతో పాటు మొత్తం అందరూ .. కవితకు వ్యతిరేకంగా మారడంతో ఆమెకు మరో మార్గం లేకుండా పోయింది. ఆ తర్వాత నుంచి పార్టీ కార్యక్రమాలకు సంబంధించి ఆమెకు పిలుపుల్లేవు. అందుకే జాగృతి పేరుతో సొంత రాజకీయాలు చేశారు. చివరికి ఏదో ఓ సందర్భంలో తనను బయటకు పంపేలా చేస్తారని.. అప్పుడు పార్టీ దిశగా ముందడుగు వేయాలని నిర్ణయించుకున్నారు. ప్రణాళికాబద్ధంగా అంతా తాను అనుకున్నట్లుగానే చేశారు.

కవిత రాజకీయ ప్రభావం ఎంత ?

కవిత ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తారు. సొంత రాజకీయాలు చేస్తారు.. అయితే ఆమె ప్రభావం ఎంత అన్నదానిపై మాత్రం భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఆమె షర్మిలలా ఘోరమైన ఫ్లాప్ అవుతారని కొంత మంది విశ్లేషిస్తున్నారు. కానీ తెలంగాణ ఉద్యమంలోఆమె పాత్ర.. ఆమె నాయకత్వ శైలి ని విశ్లేషించిన కొంత మంది తీసిపారేయలేమని అంటున్నారు. అయితే ఆమె గెలవకపోవచ్చు కానీ బీఆర్ఎస్ పతనంలో ఆమె పాత్ర కీలకం అవుతుందన్న అంచనాలు కూడా ఉన్నాయి. అసలే చిక్కిపోతున్న బీఆర్ఎస్ ఓటు బ్యాంకులో మూడు ,నాలుగు శాతం కవిత ఖాతాలోకి వెళ్లినా బీఆర్ఎస్ కోలుకోవడం అసాధ్యం అవుతుంది.

# వర్తకసంఘం వినాయక పందిరి వద్ద వైభవంగా జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు







నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటున్న శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రులలో భాగంగా 8వ రోజు పందిరి యందు వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు జరిగినవి. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును చేసుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, మరియు వెయ్యి మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండపంలో చిన్నారులు భగవద్గీత,భక్తి గీతాలు పాడారు. చిన్నారులందరికీ పెన్ను బాక్సులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల కృష్ణమూర్తి,స్టేజి ఆర్గనైజర్ కంటాల రిత్విక్, కొత్తగుండ్ల సుబ్బలక్ష్మి, కుటుంబరావు,చవ్వ సంతోష్ కుమార్, వంకదార ఇందిరా,దీప్తి, సౌజన్య,హరీష, నాగ, సునీత,మౌనిక, విజయ,సంకా రమ, భువన, బిందు, ఝాన్సీ,పద్మజ, సరోజ,రాణి, నాగలక్ష్మి ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

# జగన్, ఆయన ఎమ్మెల్యేలు సభకు వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని స్పీకర్ హితవు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

సభాపతిగా ఎమ్మెల్యేలందరికీ సమాన అవకాశం కల్పిస్తానన్న అయ్యన్నపాత్రుడు. జగన్ అసెంబ్లీకి సిద్ధమా అంటూ చంద్రబాబు చేసిన సవాల్? ను ఎక్స్ లో ప్రస్తావించిన స్పీకర్. జగన్? కు ప్రతిపక్ష హోదా కావాలంటూ మాట్లాడుతుండటాన్ని తప్పుబట్టిన స్పీకర్. ప్రతిపక్ష హోదా నిబంధనలపై తాను ఇప్పటికే స్పష్టత ఇచ్చానంటూ ఎక్స్ లో స్పీకర్ పోస్ట్.

# తిరుమలలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రెస్‌మీట్.



**తిరుమల నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

తిరుమలలోని అన్ని విభాగాల్లో శ్రీవారి సేవకులు సేవలు అందిస్తున్నారు.. శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించే దిశగా సేవకులకు శిక్షణ. శ్రీవారి సేవకులకు కనీస విద్యార్హత గ్రాడ్యుయేషన్.. శ్రీవారి సేవకులకు తిరుమలలో శిక్షణ ఇస్తాం. మూడ్రోజులు శిక్షణ, ఒకరోజు ఫీల్డ్ విజిట్.. సీఎం చంద్రబాబు సూచన మేరకు స్విమ్స్, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రిలోనూ వాలంటరీ సర్వీసెస్. భక్తులకు మరింత రుచికరమైన ఆహారం అందించడమే లక్ష్యం.. గతంలో క్యాంటీన్ల నిర్వహణ సరిగా ఉండేది కాదు. తిరుమలలో క్యాంటీన్లకు కొన్ని నియమ నిబంధనలు పెట్టాం.. టెండర్ ప్రాసెస్ అంతా వీడియో రికార్డు చేస్తాం. ఆదాయం ముఖ్యం కాదు, భక్తులకు మంచి ఆహారం అందించడమే లక్ష్యం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

# హరీష్ రావుపైనే పెద్ద కుట్ర జరుగుతోందా ?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**



భారత రాష్ట్ర సమితి అంతర్గత రాజకీయాలను చూస్తున్న వారికి క్లియర్ గా ఒక్కటే అర్థమవుతోంది.. కేసీఆర్ ఫ్యామిలీ ఒక్కటే..కానీ ఆ ఫ్యామిలీలో హరీష్ రావు లేడు.. సంతోష్ రావు లేడు. వారిద్దరినే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?. సంతోష్ రావు నేరుగా పాలిటిక్స్ లో లేడు. హరీష్ రావు ఉన్నారు. ఆయన బీఆర్ఎస్ లో కేటీఆర్ కన్నా ఎక్కువ ప్రభావం చూపగల నాయకుడు అనేది ఎక్కువ మంది నమ్మకం.ఇప్పుడు ఆయనపైనే ఎందుకు కుట్రలు జరుగుతున్నాయన్నది కొంత మందికి వచ్చిన సందేహం.

హరీష్ రావుపై ఇప్పటి వరకూ నిర్దిష్టమైన ఆరోపణలు లేవు. ఆయనకు పెద్ద పెద్ద వ్యాపారాలు ఉన్నాయని .. ఆస్తులు ఉన్నాయని ఎవరూ ఆరోపణలు చేయలేదు. బీఆర్ఎస్ నేతలు అసలు చేయలేదు. ఇప్పుడు కొత్తగా కవిత సంచలన ఆరోపణలు చేస్తున్నారు. కవిత అవినీతి ఆరోపణలు చేయడమే కాదు.. పార్టీని క్యాప్చర్ చేస్తారని కూడా చెప్పారు. అంటే హరీష్ రావుపై పూర్తి స్థాయిలో పార్టీ నాయకత్వంలో అనుమానాలు పెంచే ప్రయత్నాలు చేశారని అనుకోవచ్చు.

హరీష్ రావును కేసీఆర్ ఒక్కో సారి దగ్గరకు తీసుకుంటున్నారు.. ఒక్కోసారి దూరం పెడుతున్నారు.దానికి కారణంగా ఎక్కువ మంది కేటీఆర్ ను ముందుకు తీసుకెళ్లమేనని అనుకుంటున్నారు. కానీ కవిత మాత్రం హరీష్ రావు అవినీతి కారణంగానేనని అంటున్నారు. కారణం ఏదైనా హరీష్ రావు ఇప్పటి వరకూ పార్టీకి కానీ..కేసీఆర్, కేటీఆర్ కు కానీ వ్యతిరేకంగా ఎప్పుడూ ఒక్క మాట మాట్లాడలేదు.కానీ హరీష్ పై ఇప్పుడు భయంకర దాడి పార్టీ నుంచే జరుగుతోంది. దీని వెనుక ఏదో ఉందని.. అనుమానించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

నిన్నామొన్నటి వరకూ కేటీఆర్ పై కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నడపడం చేత కాదన్నారు. కానీ ఇవాళ రామన్న..రామన్న అభిమానం చూఫారు.మాట్లాడి 103 రోజులు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ మొత్తం చూస్తే.. హరీష్ రావు మాత్రమే టార్గెట్ అయ్యారని అర్థం చేసుకోవచ్చు.

# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ వేసిన రిటైర్డ్ సీఎస్ ఎస్కే జోషి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

ప్రభుత్వం సాక్షిగా మాత్రమే తనకు నోటీసులు ఇచ్చిందని, లీగల్ నోటీసులు ఇవ్వలేదని.. తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్ ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టనున్న హైకోర్టు.

# కవిత సంచలన కామెంట్స్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

హైదరాబాద్: భారతీయ రాష్ట్ర సమితి పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయటంపై కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు బుధవారం ఉదయం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జై తెలంగాణ నినాదంతో ప్రెస్ మీట్ స్టార్ట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన సస్పెన్షన్ లేఖలో ప్రత్యేకంగా రెండు అంశాల గురించి మాట్లాడతానని స్పష్టం చేశారు.

కవిత మాట్లాడుతూ.. ‘ నాపై అక్రమ కేసులు పెట్టి తీహార్ జైల్లో ఐదున్నర నెలలు ఉంచారు. బయటకు రాగానే.. 2024, నవంబర్ 23వ తారీఖు నుంచి ప్రజా క్షేత్రంలోకి వచ్చి అనేక కార్యక్రమాలు చేస్తున్నాను. నేను చేసిన పనుల్లో మొట్టమొదటిది.. ఓ బిడ్డ హాస్టల్‌లో చనిపోతే అక్కడి వెళ్లాను. గురుకులాల్లో జరుగుతున్న అక్రమాల గురించి మాట్లాడాను. బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన 42 శాతం హామీ కోసం పెద్ద ఎత్తున పని చేశా. మహిళలకు 2500 ఇవ్వాలని పోస్టుకార్డు ఉద్యమం చేశాను’ అని అన్నారు..

# రాజధాని అమరావతి ప్రాంతంలో నేడు మంత్రి నారా లోకేష్ పర్యటన.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్న లోకేష్. పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా 6.8 ఎకరాల విస్తీర్ణంలో కాంస్య విగ్రహం కాంస్య విగ్రహంతో పాటు మ్యూజియం, ఆడిటోరియం, స్మృతివనం నిర్మాణం. తుళ్లూరు–పెదపరిమి మధ్య పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు. కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు టీజీ భరత్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని, ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్

# ఏపీ లిక్కర్ స్కాం కేసుపై సిట్ తనిఖీల్లో బయటపడుతున్న పలు ఆసక్తికర అంశాలు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3**

వరుస తనిఖీల్లో బయటపడుతున్న డొల్ల కంపెనీల వివరాలు రికార్టుల్లో కంపెనీ పేరు ఒకటి.. అక్కడున్న కార్యాలయం పేరు మరొకటి. సోదాల్లో బయటకు వస్తున్న మద్యం కేసు నిందితుల లింకుల బండారం చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్ద వెల్‌టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ బోర్డు. వెల్‌టాస్క్ ఫుడ్ కంపెనీ వైసీపీ నేత విజయానందరెడ్డి సంస్థగా గుర్తింపు.. తనిఖీల్లో మోహిత్ రెడ్డి కంపెనీ, విజయానందరెడ్డి కంపెనీ వివరాలు బహిర్గతం హైదరాబాద్ ప్రశాంతిహిల్స్‌లోని భీం స్పేస్ ఆఫీసుకు వెళ్తే ఇషా ఇన్‌ఫ్రా పేరుతో బోర్డు. ఇషా ఇన్‌ఫ్రా కంపెనీ డైరెక్టర్లుగా సజ్జల భార్గవరెడ్డి, ప్రద్యుమ్న.. ఎన్నికల్లో పట్టుబడిన రూ.8 కోట్లు తనవే అని క్లెయిమ్ చేసుకున్న ప్రద్యుమ్న.

# ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్రకు ముఖ్య అతిథిగా అమిత్ షా ?



హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 3 సెప్టెంబర్ 6వ తేదీన హైదరాబాద్ చేరుకొని ఐటీసీ కాకతీయ హోటల్లో బీజేపీ ముఖ్యనేతలతో సమావేశం

మధ్యాహ్నం 3 గంటలకు ఎంజే మార్కెట్ ప్రాంతంలో వినాయకుడి శోభాయాత్రలో పాల్గొని, ప్రసంగించనున్న అమిత్ షా.